విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వేల : 2.00

# నిరుపేదలు అర్హులైన వారికే ఇండ్లను కేటాయించాలి...



ఇందిరమ్మ ఇళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.






## రైతులు మిల్లర్లు చెప్పిన రేటుకే వడ్లు

# తగ్గిన మద్దతు ధర...




నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని రైస్ మిల్లర్లు సిండికేట్‌గా మారి అన్నదాతలను నిలువునా దోచుకుంటున్నారు. సీజన్ ప్రారంభంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఇచ్చిన మిల్లర్లు.. వడ్ల రాక పెరగడంతో మద్దతు ధరకు మంగళం పాడారు. వడ్ల ధరలో పైసా తగ్గించినా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించినా మిల్లర్ల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. జిల్లాలో కొనుగోళ్ల కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభం కాకపోవడం, వర్షాలు కురుస్తుండడంతో త్వరగా అమ్ముకోవాలన్న ఆతృతతో రైతులు మిల్లర్లు చెప్పిన రేటుకే వడ్లు అమ్ముతున్నారు. మరికొందరు రైతులు మాత్రం మద్దతు ధర చెల్లించాల్సిందేనని ఆందోళనకు దిగుతున్నారు. మిల్లర్లు చెప్పిందే రేటు..జిల్లాలో అత్యధికంగా మిల్లులున్న మిర్యాలగూడ, హుజూర్నగర్ ప్రాంతాల్లో మిల్లర్లు చెప్పిందే రేటుగా సన్న వడ్లను కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని 150కి పైగా మిల్లుల్లో పది రోజుల కిందటే కొనుగోళ్లు ప్రారంభమైనా, సన్న వడ్ల కొనుగోళ్లు కేంద్రాలు మాత్రం ఇంకా ప్రారంభించలేదు. జిల్లాలో సన్న ధాన్యం కొనుగోలు కోసం 75 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. దీంతో రైతులు మిల్లుల్లోనే తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది. పది రోజుల కిందట మిల్లర్లు సన్న వడ్లు క్వింటాల్కు రూ. 2,600 వరకు ధర చెల్లించారు. ఏపీ నుంచి అధికంగా ధాన్యం వస్తుండడంతో ఒక్కసారిగా ధర తగ్గించేశారు. క్వింటాల్కు రూ. 2 వేల లోపే చెల్లిస్తుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెరిగిన వడ్ల రాక.. తగ్గిన మద్దతు ధర..మిర్యాలగూడ పరిధిలో వడ్లకు సీజన్ ప్రారంభంలో రూ. 2,400 నుంచి రూ. 2,600 వరకు చెల్లించిన మిల్లర్లు.. ప్రస్తుతం రూ. 2 వేల నుంచి రూ. 2,230 లెక్కన ఇస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ. 2,320 నిర్ణయించగా,వడ్ల రాక పెరగడంతో క్వింటాల్ కు రూ. 300 నుంచి రూ. 400 తగ్గించి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. రైతుల వద్ద మిల్లుర్లు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులను నియమించారు. అయినా యాద్గార్ పల్లి, అవంతీపురం, వేములపల్లి మండల పరిధి పలు రైస్ మిల్లుల్లో తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మిల్లర్లు కుమ్మక్కై ఒక్కో రోజు కొన్ని మిల్లుల్లోనే వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ నడిపిస్తున్నారు. వంతులవారీగా మిల్లులను నడుపుతుండడంతో రైతులు రెండు, మూడు రోజులపాటు క్యూలో ఉండాల్సి వస్తోంది. మరో వైపు వాతావారణంలో మార్పులు వస్తుండడంతో రైతులు ఎలాగైనా వడ్లను త్వరగా అమ్ముకోవాలనే ఆలోచనతో ధర విషయంలో రాజీపడుతున్నారు.









## ఏడుపాయల క్షేత్రంలో భక్తుల సందడి...



ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత క్షేత్రం సొంతం. ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో జనసంద్రమైంది. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీర నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పుచప్పుల్ల మధ్య బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

# కాలుష్యం వెదజల్లుతున్న కావేరి సీడ్ ప్లాంట్...



**–శ్వాస కోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తుల ఆరోపణ...**

**శంకరపట్నం:ఏప్రిల్13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులోని కావేరి సీడ్ ప్లాంట్ లో నుండి కాలుష్యం వెదజల్లుతోంది.మొలంగూర్ శివారులో కావేరి సీడ్స్ కంపెనీలో మొక్కజొన్నను బాయిలర్ చేస్తున్నారు.ఈ క్రమంలో సీడ్ కంపెనీ నుండి గొట్టం ద్వారా ప్రతిరోజు మొలంగూర్,కేశవపట్నం వైపు కాలుష్యం వెదజల్లడంతో శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాలుష్యం వెదజల్లకుండా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.కాగా ఇటీవల కాలుష్యంతో సీడ్ ప్లాంట్ ముందున్న చెట్టు ఎండిపోయిన సంఘటనలు ఉన్నాయి.కావున అధికారులు స్పందించి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో మోకీలు మార్పిడి ఆపరేషన్లు



**వేములవాడ , ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆదివారం రోజు ఇద్దరికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ ఆసుపత్రులలో మోకీలు మార్పిడి ఆపరేషన్లకి వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ప్రసిద్ధి గాంచింది. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో42 మోకీలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్లు అనిల్, శశికాంత్ మరియు మత్తు వైద్యులు డా.తిరుపతి మరియు ఇతర సిబ్బంది లను సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 13**
నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ కు సంబంధించి ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారు చేసిన తీపి జ్ఞాపకాలను మరోసారి నెమరు నెమరు వేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు మేమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు నర్సింగరావు,శ్రీహరి, రాజశేఖర్,సతీష్ కుమార్, వెంకట రాములు,పూర్వ విద్యార్థులు దుబ్బరాజు, అశోక్, మహేందర్ నాగరాజు, స్వసంత్రం, పరశురాములు,శ్రీనివాస్, అశోక్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ బాపురెడ్డి



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 13**
నిజాంపేట మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పప్పుల బాపురెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రైతులు దళారులను నమ్మకుండా సద్వినియోగంచేసుకోవాలన్నారు.దీనికి మద్దతు ఏ గ్రేడ్ ధర 2320, బి గ్రేడ్ దర 2300 ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ శోభరాణి, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,డైరెక్టర్లు దుర్గయ్య,బజారు శ్రీనివాస్ గౌడ్,రాజ్యం, నాయిని లక్ష్మణ్,రైతులు కొమురయ్య,రంగారి ఎల్లయ్య, మోహన్ రెడ్డి, చిన్నఅంజాగౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ మైపాల్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**–అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలిలి..**

**హసన్ పర్తి మండలం ఏప్రిల్ 13(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈరోజు జై బాపు, జై భీమ్, జై సా%శీ%దన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ మండల కోఆర్డినేటర్ ప్రోగ్రామ్ ఇన్చార్జి బంక సరళ, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కొంతమంది మార్చాలని చూస్తున్నారు,జిల్లాలో గాని మండలాల్లో గాని గ్రామాల్లో గాని,రాణిస్తున్నారంటే ఆ రాజ్యాంగ ఫలితమేనని అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు దుష్టశక్తులు చూస్తున్నారని రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేశారు .మాజీ మార్కెట్ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ ఉపసర్పంచ్ బండ చంటి రెడ్డి, సందరాజు సంతోష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అన్వర్, వర్ధన్నపేట సోషల్ మీడియా ఇన్చార్జ్ పుట్టతిరుపతి, సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ బిగుల్ల సురేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్,గ్రామ ఉపాధ్యక్షులు నన్న బోయిన సుభాష్ యాదవ్,మాజీ ఎంపిటిసి రేణుకుంట్ల పరమేశ్వరి అశోక్, పోగుల రాజ దుర్గయ్య,గీకురుగట్టు స్వామి, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు రేణికుంట్ల ప్రవీణ్, గ్రామ ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్ గౌడ్, గ్రామ కార్యదర్శి తోపేలా రమేష్, గ్రామ మహిళ అధ్యక్షురాలు ఏలిమీ మమత, కుమారస్వామి, కొత్తకొండ రవి, కొత్తకొండ వెంకటేష్,పంజాల పరమేశ్వర్, పోగుల రాజ్ కుమార్, మోటపోతుల రాజు, పంజాల సాంబరాజు, వల్లాల అశోక్, గొర్రె సతీష్, ఆర్ అనిల్, ఆర్ కమలాకర్, ఆర్ సాంబయ్య, ఆర్ జెండర్, పిట్టల రామస్వామి, ఆర్ ఆనంద్,డి రవి, గ్రామ మహిళలు కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగాయపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు డోకూరి ప్రభాకర్ రెడ్డి గారి సహకారం



**తలకొండపల్లి.ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలపరిధిలోగలసంగాయపల్లిగ్రామంలో స్వామి వివేకానందవిగ్రహంఏర్పాటుకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 30 వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు.అలాగే గ్రామ పెద్దలు తిరుపతిరెడ్డి, జనార్దన్ రెడ్డి,చుక్కారెడ్డి ,రవీందర్ రెడ్డి, మరియు ప్రజలు యువకుల సహకారంతో గ్రామం నడిబొడ్డున స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు పెద్దలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామనితెలియజేశారు.గ్రామ అభివృద్ధికి, యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతీకగా వివేకానంద స్వామి విగ్రహాన్ని సంగాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ పెద్దలు ప్రకటించారు. వివేకానంద స్వామి యొక్క జీవితం, సిద్ధాంతాలు యువతకు మార్గదర్శిగా ఉంటాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. విగ్రహ నిర్మాణానికి కావాల్సిన స్థలం కేటాయించడమేకాక, అవసరమైన విరాళాల సేకరణ,నిర్మాణ పనులకు సహకారం అందజేయడానికి గ్రామస్తులు ముందుకు వచ్చినట్లు గ్రామ యువకులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో సాంస్కృతిక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే మార్గం సిద్ధమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటు చేస్తున్న పెద్దలందరికీ గ్రామ యువకులు జనార్దన్ రెడ్డి,శివప్రసాద్,జిల్లెల్ల శ్రీనివాసరెడ్డి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కేశవులు గౌడ్,నరేష్ గౌడ్, కొండల్ గౌడ్,దిలీప్ కుమార్ ,నాగరాజు గౌడ్,సతీష్ కుమార్,సురేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఈ. శ్రీనివాస రావు



**వేములవాడ , ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లించు కొన్న పిదప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు ఇచ్చారు.ఆలయ ఈ ఈ ,రాజేష్, ఏ ఈ ఓ శ్రవణ్ పర్యవేక్షకులు శ్రీకాంత్ లడ్డు ప్రసాదం అందజేశారు.

# కరెంట్ షాక్ తగిలి గాయాలైన యూనియన్ సభ్యుడు కొమరేష్..



**– వీలర్ యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం..**

**వేములవాడ , ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ లో టూ వీలర్ యూనియన్ సభ్యుడైన కొమరేష్ కు ఇటీవల జరిగిన కరెంట్ షాక్ తగలడం వలన స్వల్ప గాయాలైనవి యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన అధ్యక్షులు ఆడెపు మల్లేశం ప్రధాన కార్యదర్శి కోడం కనకయ్య ఉప అధ్యక్షులు శ్రీనివాస్ కోశాధికారి గూడూరు నరేష్ గౌరవ అధ్యక్షులు కొత్త అనిల్ మాజీ అధ్యక్షులు కోడం శ్రీనివాస్ మరియు యూనియన్ సభ్యులు చిందం భగవాన్ అల్లాడి మారుతి భైరవ గణేష్ తాటికొండ గణేష్ వాసం భూమేష్ వాసం శ్రీనివాస్ బత్తుల నాగరాజు మహేష్ కోడం నెహ్రూ తాటికొండ అనిల్ బిల్లా కృష్ణ కోడం గాంధీ తాటికొండ సురేష్ సంజీవ్ మరియు సభ్యులందరూ పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్ర సాంగ్ సిడి ఆవిష్కరణ చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం నాడు హనుమాన్ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర దేవాలయం వద్ద రాజు చీరాల రాసిన హనుమాన్ జయంతి వీర హనుమాన్ విజయ యాత్ర సాంగ్ సిడిని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ లు ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ముందుగా హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అవకాశం కల్పించిన వారికి ధన్యవాదాలు అని అన్నారు. గజ్వేల్ బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, హైందవ సోదరుల అధ్వర్యంలో రామాలయం నుండి ప్రారంభమైన హనుమాన్ విజయ శోభాయాత్ర పుర వీధులు గుండా, సంతోషిమాత ఆలయం వరకు నిర్వహించారు. శోభా యాత్రలో పలువురు మజ్జిగ, మంచి నీరు, పులిహోర పంపిణీ చేశారు. ఈ హనుమన్ విజయ శోభాయాత్ర కార్యక్రమంలో అధిక సంఖ్యలో హైందవ హిందూ సోదరులు, మహిళా భక్తులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. వీర హనుమాన్ విజయ శోభాయాత్ర కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## ఆపద సమయంలో రక్తదానం చేసిన మేమున్నాము స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు



**–కాసార్ల నరేష్ పులి శేఖర్..**

**కొడిమ్యాల: మన వార్త ఏప్రిల్ 13 శ్రీనివాస్**
కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి గారికి ఆరోగ్యం బాలేక జగిత్యాల విజయ హాస్పిటల్ లో చేరగా రక్తహీనత తో బాధపడుతున్న పెషేంట్ మోహన్ రెడ్డికి రక్తం ఎక్కించాలని డాక్టర్ గారు చెప్పారు పరిస్థితి తెలుసుకున్న మేమున్నాము స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బుర్ర సంతోష్ సంస్థ సభ్యులైన పులి శేఖర్ కాసార్ల నరేష్ గారిని జగిత్యాల బ్లడ్ బ్యాంక్ పంపించి రక్తదానం చేయించారు రక్తదానం చేసిన శేఖర్ ని పెషేంట్ కుటుంబ సభ్యులు సంస్థ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బుర్ర సంతోష్ మరియు పలువురు అభినందించారు.

# బలహీనవర్గాల రిజర్వేషన్ ల ప్రధాత మండల్




**హనుమకొండ కేయు ఏప్రిల్ 13(మనవార్త ప్రతినిధి):**బలహీన వర్గాల రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర ప్రసాద్ మండల్ అని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కొనియాడినారు. కేయూ క్రాస్ రోడ్ లో ఏప్రిల్ 13 మండల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ మండల కమిషన్ సిఫారసుల మేరకే కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలో ఓబీసీలు 27 శాతం రిజర్వేషన్లు పొందుతున్నారని అభిప్రాయపడ్డారు. దేశంలోని ఓబీసీల సమగ్ర అభివృద్ధి కోసం మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే ఒక్క రిజర్వేషన్ల సిఫారసు తప్ప కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మండల్ కమిషన్ రిపోర్ట్ లోని మొత్తం సిఫారసులను అమలు చేయటానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు మండల్ కమిషన్ రిపోర్ట్ లోని సిఫారసులను అమలు చేయకుండా తొక్కి పెట్టినాయంటే బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వాల వైఖరిని అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జాతి ఆధారిత జనగణన జరగాలని మండల కమిషన్ రిపోర్ట్ లో పేర్కొంటే ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం కులగణన చేయడానికి ముందుకు రాకపోవటం శోచనీయం. కేయూ క్రాస్ రోడ్ లో మండల్ విగ్రహం ఏర్పాటు కి జిల్లా అధికార యంత్రం సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు మండల్ వర్ధంతి కార్యక్రమంలో బీసీ నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, సతీష్, వేణు చారి, రాము, వినయ్ చారి, డాక్టర్ శ్రావణ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ 134వ జయంతి

**హనుమకొండ ఏప్రిల్ 13(మనవార్త ప్రతినిధి):** భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవానికి అన్ని ఏర్పాట్లను చేసినట్లు హనుమ కొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తారని, అనంతరం 10 గంటలకు అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలకు దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత ప్రకటనలో కోరారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి



**–అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ...**

**వేములవాడ ఏప్రిల్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల నాయకులకు ఉత్సవ కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షతన కుమ్మరి శంకర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో 13 లక్షల 50 వేల తో వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో ఏర్పాటు చేయబోతున్న బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహ కార్యక్రమానికి వేములవాడ డివిజన్ ప్రజలు, అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దుమ్మ ఆనంద్, సంటి అంజిబాబు, పెంట దుర్గాప్రసాద్, పెంట బాబు, బొడ్డు రాములు, ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, గసికంటి ప్రభాకర్, గుడిసె మనోజ్ కుమార్, కిషోర్ మూలే, జింక శ్రీధర్, సంటి మహేష్, గుండం బాలయ్య, తాళ్లపల్లి ప్రభాకర్, గుర్రం తిరుపతి, నీరేటి ప్రసాద్, జింక శ్రీనివాస్, సామర్ల ప్రతాప్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, చంటి బాబు, సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బిజెపి నేతలు



**వేములవాడ ఏప్రిల్ 13 ( మన వార్త )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వేములవాడ పట్టణ బిజెపి నేతలు తిప్పాపూర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, బిజెపి నాయకులు సంటి అంజిబాబు, రేగుల సంతోష్ బాబు, పిన్నింటి హనుమన్లు బిళ్ళ కృష్ణ కాట్కామ్ శ్రీను రేకుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం సగ్గు రాహుల్ వాసం మల్లేశం నేరెళ్ల సాయి తదితరులు

## వర్షానికి పంట నష్టం...



జనగామ జిల్లా లోని లింగాల గణపురం, రఘునాథపల్లి మండలాల్లో కురిసిన వర్షానికి పంట నేలరాలింది. పలుచోట్ల రహదారులపై చెట్లు నేలకొరిగాయి. అకాల వర్షం రైతులను నిండా ముంచిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మాయిశ్చర్ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా ఉరుములు, మేరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. దీంతో అన్నదాతలు.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం రాశులపై టార్పిన్ పట్టాలు కప్పి తడవకుండా ధాన్యం రాశులను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వారం క్రితం కురిసిన వర్షానికి కుదేలు అయిన రైతున్నలు మళ్ళీ వర్షం కురుస్తుండటంతో ఆవేదన చెందుతున్నారు. భారీ ఈదురు గాలులతో పెనుబల్లి మండలంలో విద్యుత్తు సైతం నిలిచి అంధకారంగా మారింది.

## యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ సుబెదారి ఏప్రిల్ (మనవార్త ప్రతినిధి):**యూపీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న సీడీసీ, ఎన్డీఏ, ఎన్ఏ పరీక్షలను నిర్వహిస్తున్న హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం సందర్శించారు. ఈ పరీక్షా కేంద్రంలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు పరీక్ష రాస్తుండగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం



**వేములవాడ ఏప్రిల్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ: రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ కుమారుడు రాపెల్లి శివప్రసాద్ జన్మదినం సందర్భంగా అన్నార్తులకు పేదలకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఈ అన్న వితరణ కార్యక్రమానికి దాతగా వ్యవహరించారు రాపెల్లి శివప్రసాద్ చేతుల మీదుగా పేదలకు అన్నార్తులకు అన్నము వాటర్ బాటిల్ లను అందజేయడం జరిగింది, ట్రస్ట్ సభ్యులు రాపెల్లి శివప్రసాద్ చే పేదల మధ్యన కేక్ కటింగ్ చేపించడం జరిగింది ఈ పుట్టినరోజు వేడుకల్లో సీనియర్ జర్నలిస్టులు తహేర్ పాషా, రాపెల్లి శ్రీను పాల్గొని రాపెల్లి శివప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తనకుమారునిపుట్టినరోజు వేడుకలను ఇలా పేదల మధ్య జరుపుకోవడం అన్న వితరణ చేయడం ఎంతో ఆదర్శవంతం అని ఇలా అందరూ పుట్టినరోజు వేడుకలు పేదల మధ్యన జరుపుకోవడం ద్వారా ఎంతోమంది పేదలకు అన్నర్తులకు అన్నవితరణ చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా రాపెల్లి శివప్రసాద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ట్రస్ట్ సభ్యులు కోరుకున్నారు అలాగే ఇంకా ఎవరైనా తమ పుట్టినరోజు వేడుకలు ఇలా సేవా కార్యక్రమంతో జరుపుకోవాలనుకుంటే రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ని సంప్రదించండి అని తెలియజేశారు.

## ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయందే బిల్లుల ఆమోదం అసాధ్యం...



**–ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్,.**

**వేములవాడ , ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

బీసీలకు స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వేరు వేరుగా ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు పార్లమెంట్లో చట్టపరంగా, శాస్త్రీయంగా సంపూర్ణంగా ఆమోదం పొందుటకు మరియు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని ,అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నేతలను డిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని ని, వివిధ రాజకీయ పార్టీల నేతలను, పార్లమెంట్ సభ్యులను కల్పించి వారిని మెప్పించి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందుటకు కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల అమొదంకై రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అఖిలపక్ష కమిటీని డిల్లీకి తీసుకవెళ్ళి ప్రధాని ని కల్పిస్తామని ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇచ్చిన హామీ మేరకు ప్రధానిని కల్పించాలని,పార్లమెంట్లో చట్టబద్ధంగా బీసీ బిల్లులు ఆమోదం పొందే వరకు ఢిల్లీలోనే మకాం వేసి బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా సాధించాలని రాష్ట్ర ముఖ్య మంత్రిని నరేందర్ కోరారు. అసెంబ్లీ తీర్మానంతో , రాష్ట్ర గవర్నర్ల ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని, మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాకపోతే ,అందుకు కారణాలను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపాలని, మూడు నెలల కంటే ఎక్కువ రోజులు రాష్ట్రపతి వద్దగాని కేంద్ర ప్రభుత్వం వద్దగాని పెండింగ్లో ఉంచుకోరాధని సుప్రీం కోర్టు తాజాగా తీర్పు నివ్వడం పట్ల పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులు ఉభయసభల తీర్మానంతో, గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు లేని పోని కొరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా రాష్ట్రపతిచే, కేంద్ర ప్రభుత్వంచే చట్టబద్ధంగా ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందడంలో కొన్ని రాజకీయపార్టీల నేతలు బిన్న అభిప్రాయాలతో ఉన్నారని, బిల్లులు ఆమోదం పొందకుండా కొన్ని కుట్రలు జరుపుటకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తుందని, బీసీ రిజర్వేషన్ల అమలులో ఎన్ని ఆటంకాలు ఎదురైనను, ఎన్ని కుట్రలు పన్నినను వాటన్నింటిని ఎదుర్కొంటూ, అందరినీ సమన్వయపరుస్తూ, బీసీలంత ఐక్యంగా ఉండి పార్లమెంట్లో చట్టపరంగా బిల్లులు ఆమోదం పొందునట్లు కృషి చేయాలని, బీసీ రిజర్వేషన్ బిల్లులు లేని పోని కోరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నార్సింగి (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 13**

నార్సింగి మండల కేంద్రం లోని మహర్షి దయానంద గురుకుల పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వనం రిసార్ట్లో నిర్వహించగా కార్యక్రమానికి మహర్షి దయానంద గురుకుల వ్యవస్థాపకుడు పండిత్ జీ శ్రీ కేశవ నారాయణ, కరస్పాండెంట్ జయశ్రీ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉ పాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువ లు మెమెంటో లతో సన్మానించారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు 25 సం తర్వాత ఇలా అందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అందరూ జీవితంలో మంచి స్థాయిలో ఉన్నందుకు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాజారామ్, నరేందర్ చుంచు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో నేడే పెద్ద [చంద్ర] రథోత్సవం...

**ఇళ్ళందకుంట,ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):**అపర భద్రాద్రిలో ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైకి స్వామివారిని తీసుకొని వచ్చి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు.స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగిన కార్యక్రమాల్లో భాగంగా నేడు స్వామివారిని చంద్ర రథం పైకి తీసుకొని వచ్చి ఆలయ పుర వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తుంది. నేడు జరగబోయే ఈ పెద్ద రతోత్సవం కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి సుమారు 50 వేల మంది వరకు భక్తులు హాజరవుతారని అంచనా వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు క్యూలైన్ మార్గాన్ని, చలువ పందిర్లు, వైట్ టెంట్ పాండాలు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. నేడు జరగబోయే పెద్ద రథం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశామని భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగే పెద్ద ఉత్సవం రథోత్సవము అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి,నాగరాజు ,రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లి గ్రామంలో వైభవంగా శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి రథోత్సవం



**వేములవాడ , ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)** శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి దేవాలయం మామిడిపల్లి గ్రామంలో కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి రథోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు, రథోత్సవం నందు భక్తులు చుట్టు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు శ్రీ వెంకట ప్రసాద్ పర్యవేక్షకులు, నూగురి నరేందర్ ఇన్స్పెక్టర్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఊరుకొండ. ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధినాగర్ కర్నూల్** జిల్లా. ఊరుకొండ మండల్. ఉరుకొండ పేట ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాగురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరుపలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బయో సైన్స్ సుధాకర్. ఇంగ్లీష్ బాలు. పిటి యాదయ్య. హిందీ పండిత్ అక్తార్. లలిత మేడం. సోషల్ స్టడీస్, సంపత్. సుజాత. మ్యాథమెటిక్స్ చంద్రమౌళి. తెలుగు పండిత్ చంద్రారెడ్డి. పూర్వ విద్యార్థులు శాలువాలు పూలమాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఇబ్రహీం, జంగయ్య. మోహిత్. గిరి. ఆంజనేయులు. శంకర్. షకీల్. రమేష్ మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని సత్యాగ్రహ దీక్ష

**-బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్..**



**శంకరపట్నం:ఏప్రిల్13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఆదివారం బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు శంకరపట్నం మాజీ జెడ్పీటీసీ, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో తీర్మానం పెట్టారని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కులగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని సూచించారు. సాయంత్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అభిలాష్ గౌడ్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిక్యాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలకామారి శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జెనగల లక్ష్మణరావు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్వెల్లి సామాజిక విప్లవకారుడు సనత్ జై సూర్య, సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సతీష్, సముద్రాల సంపత్, రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచేర్ల తిరుపతి, వడ్డెర సంఘం నాయకులు చల్లా రాజ్ కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రవీంద్రచారి, నాయకులు రహీమ్, గట్టు తిరుపతి, బొంగోని శ్రావణ్, గొడిశాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నార్సింగి(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 13** కొన్ని మతతత్వ పార్టీలు భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు భాధ్యత అని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నార్సింగి మండల కేంద్రంలో మండల కోఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్, యెన్నం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా గౌడ్, రాజేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువా, పూల మాలల తో సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మతతత్వ పార్టీల కుట్రలో రాజ్యాంగం నలిగి పోవద్దని రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కలిగించిందని ఆయన పేర్కొన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని, ఆ కుట్రలను తిప్పి కొట్టడానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరి రక్షణ కై జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర దుబ్బాక నియోజకవర్గం లో అన్ని మండలాల్లో విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. ప్రతి మండలానికి కోఆర్డినేటర్ ను ఏర్పాటు చేసి రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామ గ్రామా న బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం, చిత్రపటాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించి సందేశాన్ని ప్రజలకు చేరవేస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆదానీ అంబానీ లకు సంపదను దోచి పెడుతుందని చెరుకు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలన అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్, గాంధీ విగ్రహాల వద్ద మండల కోఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ ప్రజలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బాలరాజు గౌడ్, కేశవులు, రాజేష్, సంపత్ రెడ్డి, బాచి స్వామి, శ్రీధర్ రెడ్డి, రఫీఖ్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా గౌడ్, నరసింహులు, బాలాజీ, శంకర్ నాయక్, జహీర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న ఢిల్లీ అర్బన్ డెవలప్మెంట్ డైరెక్టర్ రవీందర్



**వేములవాడ , ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)** స్వామి వారికి కోడె మొక్కు చెల్లింపు చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగిరెడ్డి మండపం లో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ డైరెక్టర్ కు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు మరియు గొట్టం గిరి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా దాసారపు పవన్...



**శంకపట్నం:ఏప్రిల్13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా దాసారపు పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మొల్గూరి రమేష్, ఉపాధ్యక్షులు కాలేశి కరుణాకర్, కోరపెల్లి శివప్రసాద్, కాసర్ల ప్రభాస్, కోశాధికారి కనకం సాయి కుమార్, జాయింట్ కోశాధికారి గాజుల సుదర్శన్, ముఖ్య సలహాదారులు మోరె శ్రీనివాస్, ఆకునూరి మహేందర్, గౌరవ సలహాదారులు మోరె సతీష్, మోరె గణేష్, దాసారపు నరేందర్, గాజుల రమేష్, మోరే పోచయ్య మరియు సంఘం సభ్యులను ఎన్నుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 13, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు పాశం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ పాశం బాపిరెడ్డి వర్కటం వెంకటేష్ యాదవ్ బాకి నరసింహులు బాకీ బాలేష్ ,రవీందర్ గౌడ్ వడ్ల భాస్కర్ బాకీ ఆంజనేయులు శ్రావణ్ రెడ్డి కె ఆంజనేయులు మహిపాల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి పసుల స్వామి, పంజల కుమార్ గౌడ్, గ్రామ ప్రజలందరు కలిసి హనుమాన్ విజయోత్సవ ర్యాలీ విజయవంతం చేయడం జరిగింది.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...



**శంకరపట్నం:ఎప్రిల్13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలో ఆదివారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు శంకరపట్నం మండలంలోని మొలంగూర్, చింతలపల్లి, రాజాపూర్, ముత్తారం, మక్త గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాదయాత్రగా బయలుదేరి ప్రజల సమస్యలు వింటూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేశారు. ఆయా గ్రామాల కూడల్లో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అసెంబ్లీ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ మండల కోఆర్డినేటర్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయం..

**-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్.**



**జమ్మికుంట, ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):** భారతీయం జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ వెూత్కులగూడె%శీ%లో ఇంటింటికీ బీ జె పి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఏప్రిల్ 6, 1980న ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అదే భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం అని ప్రజల ఆశయాలకు ప్రతిరూపంగా, దేశ భవిష్యత్తును నూతన దిశగా నడిపించాలనే సంకల్పంతో ఆవిర్భవించి, అంచెలంచెలుగా ఎదుగుతూ, దేశవ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. ఈ రోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బీ జె పి చరిత్రకెక్కిందన్నారు. 1951లో శ్యామప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో జాతీయవాద సిద్ధాంతంతో ఏర్పడ్డ జనసంఘ్ దేశ సమగ్రతకు పెద్దపీట వేస్తూ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రబోధించిన ఏకాత్మ మానవవాదాన్ని తారకమంత్రంగా ప్రజలలో పని చేసింది. ఇందిరా గాంధీ నియంతృత్వ ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలోని జనతా పార్టీలో జనసంఘ్ విలీనమైంది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా బిజెపిగా ఆవిర్భవించిందని చెప్పారు. పార్టీ ఆవిర్భవించిన స్వల్ప కాలంలోనే జాతీయ పార్టీగా గుర్తింపు పొందింది. 1984 లోక్సభ ఎన్నికల్లో ఓట్ల శాతం పరంగా దేశంలో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. 1989లో 86 సీట్లు, 1991లో 116 సీట్లు సాధించి దేశ రాజకీయాల్లో బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగింది. 1996 ఎన్నికల్లో దేశంలో అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించినా, నైతిక విలువలకు పెద్దపీట వేసి అధికారానికి దూరమైంది. 1998, 1999 సార్వత్రిక ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్పేయి నాయకత్వంలో అతిపెద్ద పార్టీగా అవతరించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్ (పీజేఆర్,)బొజ్జ శరత్, ఆకుల పోచయ్య, చిరియాల విజయ్, విలాసాగర్ శ్రీధర్, పంచగిరి అఖిల్, భాషవేనా రాము, సాయిని వెంకటేశం, ఆకుల ప్రభాకర్, తోట రాజయ్య, పొనగంటి సంపత్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఈసీ మెంబర్ కు సన్మానం



**వేములవాడ ఏప్రిల్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది కనికరపు శ్రీనివాసు ను ఆదివారం రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దెబ్బేటి ప్రవీణ్, చేకుర్తి నవీన్, ఉడుతల బాలకృష్ణ, పిట్టల దేవరాజు ఉన్నారు.

# సీనియర్ ఈసీ మెంబర్ కు సన్మానం



**వేములవాడ ఏప్రిల్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది కనికరపు శ్రీనివాసు ను ఆదివారం రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దెబ్బేటి ప్రవీణ్, చేకుర్తి నవీన్, ఉడుతల బాలకృష్ణ, పిట్టల దేవరాజు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ..



**జమ్మికుంట, ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన దొంతునూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆదివారం రోజున పరామర్శించి మృతుని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోలు బియ్యాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి తను అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు, నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం గ్రామ ఉపసర్పంచ్ ప్రతాప్, నాగారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర సాయిరాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి సదానందం, గణేష్, జస్వంత్, విగ్నేష్, రాకేష్, కట్ట శ్రీను, దొంతునూరి కుమార్, దొంతునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు వర్ధంతి...



**హుజురాబాద్,ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ పార్టీ ఆఫీసులో మాజీ స్పీకర్ దిగవంత నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, హనుమాన్ దేవస్థాన కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఇంచార్జి వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు, మైనారిటీ నాయకులు యండి ఇమ్రాన్, యండి అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు కుమార స్వామి, ఉప్పు శ్రీనివాస్, ఉమాపతి రావు, కడారి తిరుమల, ఏర్ర కుమార్, గడ్డం రాఘవేంద్ర, గంటా కిరణ్ రెడ్డి, నర్సింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల రాజు కుమార్, మంద సాయి, ఉడుత ప్రణయ్, యండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ.యోగానంద లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి,ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):**
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ.యోగానంద లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి రాథోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణా రావు కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం పెద్దపల్లి మండలం, పెద్దకాల్వల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ.. మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవల సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సదయ్య, మార్కెట్ చెర్మన్, గందు సంజీవ్, సింగల్ విండో చెర్మన్, పుల్లరి వేణుగోపాల్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, దరబోనా నర్సింగ్ యాదవ్,బొజ్జ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ, గొట్టేముక్కల రజిని రవీందర్ రెడ్డి, కొమ్మ పోచాలు, శ్రీకొండ కొమురయ్య,జక్కని శెంకర్,కాదురు అంజయ్య, బుర్ర నర్సయ్య, కొమ్మ రాజేశం, కృష్ణ రెడ్డి, వెంకటేష్, బండి స్వామి, చొక్కయ్య,చెరుకు కనకయ్య, చొప్పరి సంతోష్, పెసరి స్వామి, చొప్పరి లచ్చయ్య,దేవర కొండా రాజు, ఆరుకుటి సంతోష్,కార్యకర్తలు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు..




**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 13**
నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గంగపుత్రుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ గంగాభవాని విగ్రహ ప్రతిష్ఠ కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు గంగపుత్రులు జలపందిరి, డప్పు చప్పుల మధ్య పోతరాజుల విన్యాసాల తో ఊరేగింపుగా తరిలో వెళ్ళారు. ఈ బోనాల కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, హాజరయ్యారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయనను గంగపుత్ర సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్ర కులస్తులందరూ మమేకమై గుడిని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని గంగాభవాని మాతకు ధూప దీప నైవేద్యాలను ప్రతిరోజు సమర్పించాలన్నారు. ఆ అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహేష్,గెరిగంటి నర్సింలు,మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, మావురం రాజు నాగరాజు,రాములు గౌడ్,రంజిత్ గౌడ్,కనకరాజు, సోమ్లా నాయక్,నగేష్, గంగపుత్ర కుల సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ 25 ఏళ్ల పండుగ ఏర్పాట్లు



**–సభా ప్రాంగణాన్ని పరిశీలించిన మండలి పక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..**
**–బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు...**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 13(మన వార్త ప్రతినిధి)**
ఈరోజు సభ ప్రాంగణం ఏర్పాట్లు చూసిన తదనంతరం విలేకరుల సమావేశంలో మండలి పక్షి నేత మధుసూదనా చారి మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిం దన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్ నుండి బీఆర్ఎస్ గా ఆవిర్భవించిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్ ది అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ రజతోత్సవ సభకు వచ్చినటువంటి జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ గాని, వాటర్ బాటిల్స్ కానీ, మజ్జిగ ప్యాకెట్లు గాని, ఎటువంటి ఇబ్బంది లేకుండా జనాలకు 10 లక్షల వరకు మజ్జిగ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ తెప్పించడం జరుగుతుందన్నారు. అలాగే సభ ప్రాంగణం కు వివిధ జిల్లాల నుంచి ప్రతిరోజు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ఏర్పాట్లు చూసి పోవడం జరుగుతుంది. సభ ఏర్పాట్లు చాలా అద్భుతంగా జరుగుతున్నాయి ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27 న ఎల్కతుర్తి %శ% రోడ్డు చింతలపల్లి లో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ను వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్లో జరిగే ధర్నాలో పాల్గొన్న కల్వకుర్తి ముస్లిం జేఏసీ నాయకులు



**కల్వకుర్తి.ఏప్రిల్ 13 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోనీ అల్విజాన్ మస్జిద్ దగ్గర ఈరోజు దేశవ్యాప్తంగా పార్లమెంట్ ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు బిల్లును వెంబడే వెనక్కకు తీసుకోవాలని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ముస్లింలు హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర జరిగిన మహా ధర్నాలో కల్వకుర్తి ముస్లిం జేఏసీ 40 వాహనాలలో ముస్లిం మైనార్టీలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సొంత ఆస్తుల మీద కేంద్ర ప్రభుత్వం పెతనం చెలాయించాలని చూస్తుందని అందుకే బిల్లును రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు.ఇది మైనారిటీలను అణిచివేసే కుట్ర.రాజ్యాంగ వ్యతిరేక బిల్లు. దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే నియంతమోడీఅజెండా.పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే చాలా సిగ్గుచేటు అని దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే ఒక చర్య అని. ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా మరొకటి కాదనీ.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగం. దేవుడికి ఇచ్చిన ఆస్తిని కాజేసి మోడీ బినామీలకు,మోడీ దోస్తులకు వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర చేస్తున్నారనివక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నావారి వేదన వినకుండా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య. వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోకపోవడం మోడీ నియంతృత్వ విధానానికి నిదర్శనం.వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణకలెక్టర్లకుఅప్పగించడం,వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం, వక్ఫ్ ఆస్తులు 12 ఏళ్ళుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం,300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్ లు అడగడం,వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే 5 ఏళ్లు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసేవ్యతిరేకచర్యలేమైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకుమద్దతు పలకడం దారుణం.ఇది అత్యంత శోచనీయం. సెక్యులర్ పార్టీ ముసుగు తొలగింది.వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీలు ఇచ్చి, మరోపక్క పార్లమెంట్ లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం పచ్చి మోసం. ఈ బిల్లు వెనక్కకు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని ఈరోజు జరిగే బహిరంగ సభ కు ముస్లిం మైనార్టీలు నలువైపుల నుండి వచ్చి ప్రభంజనం సృష్టిస్తారని ఈ ప్రభంజనాన్ని చూసి మోడీ వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని వారు అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి..



**– తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.**

**జమ్మికుంట, ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):**
జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రాము మాట్లాడుతూ కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన ధాన్యాన్ని రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, పండించిన పంటకు గ్రామాలలో స్థలాలు లేకపోవడం వలన దళారులు కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపో తున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కనుక ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆదివారం రోజు ఆవిష్కరించారు.విపత్తులు ఏర్పడిన సంధర్భంలో ఏ పద్ధతిలో వాటిని ఎదురుకోవలో , అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలో వాటిపై అవగాహన కార్యక్రమాలను ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించానున్నారు. ఈ మేరకు ఆ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు ఏప్రిల్ 14 తో ముగుస్తుంది



**-నేడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నిరుద్యోగ ఎస్సి , ఎస్టీ , బిసి , మైనారిటీ , ఓ బి సి , ఈ బీసీ యువతకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులు చేసుకొనుటకు తేదీ 14-04-2025 సోమవారంతో ముగుస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు జిల్లాలో 30,299 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో, 19,512 మంది దరఖాస్తుదారులు దరఖాస్తులను , సంబంధిత మండల కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మరియు మున్సిపాల్టీ కార్యాలయాల్లో అందజేసినారు. ఇంకనూ , 10,787 దరఖాస్తులను సమర్పించవలసియున్నది.కావున , దరఖాస్తు చేసుకున్న ఎవరైతే దరఖాస్తులను అందజేయ లేదో వారు సంబంధిత మండల కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో , మున్సిపాల్టీ కార్యాలయాల్లో అందజేయాలని కోరనైనది. ఎస్సి యువత రూ.1.00 లక్ష యూనిట్లకు (బ్యాంకు సంబంధంతో) , బ్యాంకు సంబంధం లేకుండా అమలు పరుచబడు రూ. 50,000/- యూనిట్లకు తక్కువ దరఖాస్తులు చేసుకున్నందున , అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకొన వలసినదిగా ఎస్సీ యువతను కోరడమైనది. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## హుజురాబాద్ లారీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా రాజయ్య, మాజీద్



**జమ్మికుంట/హుజురాబాద్, ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ లారీ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా కే రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి మాజీద్ ఎన్నికయ్యారు.వైస్ ప్రెసిడెంట్ ఎం డి అహ్మద్, జాయింట్ సెక్రెటరీ గా సయ్యద్ మునిర్, క్యాషియర్ గాఎం.జనార్ధన్ రెడ్డి లు ఎన్నికయ్యారు. లారీ డ్రైవర్ల, క్లీనర్ల సమస్యల పరిష్కారం కోసం తమ పాలకవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు లారీ అసోసియేషన్ సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

## గౌడ్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ మహాసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ మహాసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీ పితమహులు దార్శనికులు బిందెశ్వరి ప్రసాద్ మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో గొర్రెల కాపరుల నాలుగో ఆవిర్భావ మహాసభను నిర్వహించుకోవడం చాలా సంతోషమన్నారు. మీ బిడ్డగా అసెంబ్లీలో మీ సమస్యలను మాట్లాడి పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు గొల్ల కురుమ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పరమేశ్వర్‌రెడ్డి



**-ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి...**

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి, ఏప్రిల్13, మనవార్త.**


అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. సీఎం రేవంత్‌రెడ్డిని పరమేశ్వర్‌రెడ్డి కలిసి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధుల గురించి వినతి పత్రం అందచేశారు.నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలన్నారు. అవసరమైన కాలనీలలో సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం కింద అర్హులైన యువతకు అవకాశం కల్పించి స్వయం ఉపాధి రంగాలలో రాణించేలా ప్రోత్సాహించాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పరమేశ్వర్‌రెడ్డికి సూచించారు. సన్నబియ్యం పథకానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## పెద్ది ఫైట్ ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో కీలకం



పెద్ది (రామ్‌చరణ్ పాత్ర పేరు)క్రికెట్ గ్రౌండ్‌లో బ్యాటింగ్‌కు దిగితే ఎలా ఉంటుందో ఇటీవల 'పెద్ది' సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌లో యూనిట్ చూపించింది.అదే పెద్ది ఫైట్ చేస్తే ఎలా ఉంటుందో చూడాలంటే మరికొన్ని రోజులు ఎదురు చూడాల్సిందే. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో 'పెద్ది' సినిమా తెరకెక్కుతోంది.ఈ పీరియాడికల్ మల్టీస్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ కపూర్ హీరోయిన్. ఈ సినిమాలో రామ్‌చరణ్ క్రికెటర్‌గా కనిపిస్తారు. ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఇటీవల హైదరాబాద్‌లోని శివార్లల్లో ప్రారంభమైందని తెలిసింది. రామ్‌చరణ్ పాల్గొంటుండగా ఓ ఫైట్ చిత్రీకరిస్తున్నారట. రైల్వేస్టేషన్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో కీలకంగా ఉంటుందట. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న 'పెద్ది' చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

## అఖండ' ఇంటర్వెల్ సీక్వెన్స్ గుర్తొస్తేనే గూజ్‌బంప్స్




అఖండ' ఇంటర్వెల్ సీక్వెన్స్ గుర్తొస్తేనే గూజ్‌బంప్స్ వచ్చేస్తాయి. ఆ స్థాయిలో తెరకెక్కించారు దర్శకుడు బోయపాటి శ్రీను. సినిమాలో అఘోరా పాత్ర ఎంటరయ్యేది కూడా ఆ సీన్లోనే.ఆ ఎపిసోడ్‌లో తమన్ ఇచ్చిన ఆర్.ఆర్ అద్భుతమైతే.. బాలకృష్ణ స్క్రీన్ ప్రెజన్స్ మహాద్భుతం. ప్రస్తుతం 'అఖండ' సీక్వెల్‌గా 'అఖండ %-% తాండవం' సినిమాను బోయపాటి తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ సీక్వెల్‌కి సంబంధించిన ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం ఓ భారీ సెట్‌ను మేకర్స్ సిద్ధం చేస్తున్నారు.ఈ సెట్‌లోనే రెండువారాల పాటు ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తారట. స్టంట్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో ఈ ఫైట్ చిత్రీకరణ జరుగుతుందని తెలుస్తున్నది. తొలి పార్ట్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ని మించేలా ఈ ఎపిసోడ్ ఉంటుందని బోయపాటి టీమ్ చెబుతున్నది. సినిమా మొత్తానికీ ఈ ఎపిసోడ్ హైలైట్‌గా నిలుస్తుందని వారు నమ్మకంగా చెబుతున్నారు. ప్రస్తుతం హిమాలయాల్లో బాలయ్య అఘోరా పాత్రపై కీలక సన్నివేశాలను తీస్తున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక, ఇంటర్వెల్ ఎపిసోడ్ షూట్ మొదలవుతుందట. 14రీల్స్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే.